

కథ

# ధ్వంసరచన

శ్రీనివాసమూర్తి

హలో! నీకో గుడ్ న్యూస్ ముందు చెయ్యికలుపు. "అన్నాను. రమేష్ ను చూస్తూనే. ప్రశ్నార్థకంగా నా వైపు చూశాడు. రమేష్ . నేనూ రెండ్రోజులనుంచి కలుసుకో లేదు. ఎవరి పరీక్షల డ్యూటీలో వాళ్ళం బిజీగా వున్నాం.

నీకో ఉరితాడు సిద్ధంచేశాను ! మళ్ళీ ప్రశ్నార్థకమే రమేష్ మొహంలో. "నీ జీవితానికి ముక్తి ప్రసాదించి ఆనందిద్దామనీ, మీ యింటికి ఒక పెళ్ళి సంబంధాన్ని పంపాను "అన్నాను.

పెళ్ళిగురించి నా స్నేహితులతో మామూలుగా యిట్లాగే మాట్లాడుకుంటాం. ఎప్పుడు ఈమాటలువిన్నా నవ్వి జోక్ పేల్చే రమేష్ మొహంలో ఏ భావమూ లేదు.

"సార్ ! ఈ రోజు మూడ్ బాగా లేదు. "అన్నాడు కణతలు రుద్దు కుంటూ.టీ తాగి కాసేపు బాతాఖానీ వేస్తే మళ్ళీ మనవాడు మూడ్‌లోకి వస్తాడు కదా ! అని టీ తాగుదాం రమ్మని బాషాహోటల్ లోకి తీసుకు పోయాను.

ముందునేను సిగరెట్ ముట్టించుకొని వెళ్ళి రమేష్‌కు యిచ్చాను. యింకా సీరియస్ గానే వున్నాడు."పెళ్ళి గురించి నువ్వేందిగులు పడొద్దు. మేం లేమా ? పదిమందిలో పెళ్ళి చావుతో సమానం "! సరేనా అని కూర్చున్నాను. నా జోక్ కు రమేష్ నవ్వ లేదు, సరికదా. "ఈ రోజు మూడ్ బాగా లేదు. డిస్టర్బ్‌డ్ గా వున్నాను. అన్నాడు. యేం ! "ఒక అసంపూర్తి కథ కలవర పెడుతూవుంది".

సెక్స్ , క్రైమ్, వయలెన్స్ కథనా"! అన్నాను.

'కాదు కుటుంబంగురించి'-

"మరియింకేం. కుటుంబం అంటేనే సస్పెన్స్ ,సెక్స్ , క్రైమ్, వయలెన్స్ కాదంటావే." అన్నాను నా సాధారణమైన ధోరణిలో "ప్లీజ్ వింటావా రమేష్ రిక్వెస్ట్ చేస్తున్నాడు. యింతవరకూ రమేష్ పరిస్థితి నాకు అర్థం కాలేదు. చాలా అసహనంగా వున్నాడు. నేను యింక సైలెంట్ అయి వూఁ ! అన్నాను. రమేష్ ప్రారంభించాడు. నేను కాలేజిలో చేరాక ,కాలేజికి దగ్గరలో వొక యింటికి మారాము. గుర్తుంది కదా ! ఆ యిల్లు మొత్తం నాలుగు యిళ్ళు వున్న కాంపౌండ్‌లో వుంది. మేం ఆ యింట్లోకి వచ్చే సరికి ముందు పోర్షన్ లోవున్న రెండు యిళ్ళ వాళ్ళలో వుద్యోగస్తులు కాపురం వుంటున్నారు. వెనుక పోర్షన్ లోని మా యిల్లు, కాక యింకో పోర్షన్ ఖాళీగా వుంది. మేము చేరిన తరువాత కూడ ఎవరో ఒకరు వచ్చి చూసి పోతున్నారు గానీ ఎవరూ చేరలేదు.

ఒకరోజు కాలేజి నుంచి యింటికి రాగానే, "ఎదురిల్లు ఎవరో చూసినట్టు, యింకో వారం రోజుల్లో చేరుతున్నట్టూ యింటాయన పేరు చలపతి రెడ్డి అనీ, ఆయన ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీస్‌లో యల్.డి.సీ. అనీ, ఆయన భార్యపేరు రమణి అనీ, చాలా మంచి మనిషిలాగా కనపడు తుందనీ......యింకా యింకా.....అనేక విషయాల్ను అమ్మ అనౌన్స్ చేసింది. అమ్మకు తప్ప మా యింట్లో మిగతా వాళ్ళెవరికి మొదట్లో పెద్ద ఇన్‌ట్రస్ట్ అని పించలేదు. కానీ ప్రతిమనిషికి యితరులతో సంబంధాలు కలిగి వుండడంలో ఒక ప్రేమ వుంటుంది, ఒక అవసరం కూడా వుంటుంది. అలాంటిదే మా ఇన్‌ట్రస్ట్ కూడా. చిన్న తనంలో మన సేహితుల్లోకి కొత్త వాళ్ళను చేర్చుకోవడానికి చూపే ఉత్సాహం లాంటిదే యిదికూడా.

కానీ ఎంత వుత్సాహంవున్నా నగరాల్లో మనుషుల జీవితాలకు ఒక పరిధివుంటుంది. అంతకు మించి దాటి పోలేము. పైగా మాది బ్రాహ్మణ కులం. వాళ్ళు అంటనట్టుంటారు. మరీక్లోజ్‌గా మూవ్ అయితే ఏమనుకుంటారో నని మేమూ మెయిన్‌టయిన్ చేస్తాం. మనుషుల మధ్య సహజమైన సంబంధాలు పోయి చాలాకాలమైంది. యిపుడు మిగిలినవి వ్యాపార సంబంధాలు కొనడం-అమ్మడం సంబంధాలు -

కొత్తగా వచ్చిన చలపతిరెడ్డి కుటుంబాన్ని మాయింట్లో అందరూ ఇన్‌ట్రస్ట్ తో అబ్జర్వ్ చేస్తున్నారు. వాళ్లకు ఒక అబ్బాయి వున్నాడు. థర్డ్‌క్లాస్ చదువుతున్నాడు. చలపతి రెడ్డి అప్పుడప్పుడూ బైటకూర్చుని తాతతో బాతాఖానీ వేసేవాడు. దానివల్ల అర్థమైంది యేమంటే ఆయన ఎక్కువగా మాట్లాడ్తాడని. అప్పుడప్పుడు తాగియింటికి వచ్చేవాడు. అదితెలిశాక మా యింట్లో వాళ్ళు, యింకొంత దూరం అయ్యారు.

ఒకరోజు పొద్దున్నే మా వోనర్ యింటి కొచ్చాడు, బైటముగ్గు వేస్తున్న మా అమ్మను పలకరించాడు "యేమ్మా !యిల్లు సౌకర్యంగా వుందా ?యింకోవారం రోజులు ఆగండి. వాటర్ ప్రాబ్లం లేకుండా బోరింగ్‌వేయిస్తాను "అన్నాడు. చలపతిరెడ్డి యింటి వైపు నడిచి "రెడ్డెమ్మా ! రెడ్డి వున్నాడా "? అని బైటనుంచే అరిచినాడు. లేడన్నా! హైద్రాబాదు పోయినాడు "- బైటికివస్తూ రమణి చెప్పింది. రెడ్డెమ్మా ! ఒకమాట చెప్తా కోపం తెచ్చుకో వద్దు. బాడి గయియ్యడం బరువైతే ఎందుకంత కష్టంతోని వుండాల. చిన్నయిల్లు జూస్కోండి. అడ్వాన్సు యియ్యలేదు. రెండునెల్ల బాడిగా యియ్య లేదు. రెడ్డి వస్తే చెప్పు. నేను ఈ మాట అన్నానని కోపం తెచ్చు కోవద్దు. దుప్పటి వున్నంత వరకే ముదురు కోవాల " అని వెళ్ళిపోయినాడు.

ఆ తరువాతనుంచి రెడ్డికోసం వచ్చే వాళ్ళ సంఖ్య రోజు రోజుకూ ఎక్కువ అవుతూ వచ్చింది. తన కోసం వచ్చే వాళ్ళను తప్పించు కోడానికి రాత్రి 11 గంటల తరువాత వచ్చేవాడు. అంత వరకూ ఎవరు వచ్చినా "రెడ్డి యింట్లో లేడు". అని ఆమె చెబుతూ వచ్చేది. వచ్చిన వాళ్ళుగొణుక్కుంటూ వెళ్ళిపోయేవాళ్ళు. కొంతమంది ఆయన్ను పట్టుకోడానికి పొద్దున ఐదుగంటలకే వచ్చేవాళ్ళు. రెడ్డియింట్లోవున్నా ఆమె లేడని చెప్పి పంపేది.

ఒకరోజు వాళ్ళ బంధువులే కొంతమంది వచ్చారు. ఎవరికో వుద్యోగంయిప్పిస్తానని మాట యిచ్చాడట. వారంరోజుల్లో తిరిగి యిస్తానన్న వాడు, యింతవరకూ యివ్వలేదు- వుద్యోగమూ రాలేదు. డబ్బులు యిచ్చిన ఆయన తల్లి బంధువులందరినీ కూడదీసుకుని పంచాయితీకి వచ్చింది. "అది కాదమ్మా ! మొగుడన్నాక తాగుతాడు, తిరుగుతాడు, పెండ్లాంకంట్రోల్ లో పెట్టుకోవాల్న వద్దా ! మొగుడుని ఆ మాత్రం చెప్పుకో లేవూ. నువ్వేం ఆడదానివా ! గాడిదవా ? యింటికాడికి అప్పులోళ్ళు వొచ్చి తిరిగి పోతాంటే సిగ్గని పించడంలా ! నీకు" - అని మాట్లాడినారు. రమణి సిగ్గుతో తలదించుకుంది. అటు వంటి విషయాలకు ఆమె అతీతంగా కూడా అనిపించి, క్రమంగా కొన్ని విషయాలు వినపడనట్టుగా కూడా వుండేది. చుట్టుప్రక్కల వాళ్ళు రమణికి చెవుడు అనుకునేవాళ్ళు.

పోయిన ఎండాకాలం. మేమందరం ఆరు బయట్లో పడుకుంటాం. ఒకరోజు రాత్రి రెండు గంటల సమయంలో, అందరం నిద్ర పోతున్నాం. పోలీసు బూట్ల చప్పుడు విని పించింది. ముగ్గురు పోలీసులు, ఒక యిన్‌స్పెక్టరు.

రెడ్డియింటి దగ్గరికొచ్చి "చలపతిరెడ్డీ" ! అని మొదట పోలీసులు పిలిచారు. యిన్ స్పెక్టరు తలుపు మీద లాఠీతో దబదబా బాది - "రేయ్ ! చలపతి రెడ్డీ" అని అరిచాడు. అయినా లోపలి నుంచి ఎటువంటి జవాబు లేదు.

బైట మంచంమీద పడుకున్న తాత "రెడ్డి లేనట్టుంది నాయనా ! ఆమె వొక్కతే వుంది"అని చెప్పాడు.

వీడు మంచి కే.డీ. నా కొడుకు లా వున్నట్టుందే. రాత్రి వొచ్చినా దొరకడు". అని ఎస్. ఐ అంటుండగా నే రమణి వచ్చి తలుపు తీసింది.

"మీ ఆయన లేడామ్మా"!అన్నాడు పోలీసు. నిద్ర లో నుండి లేచివచ్చిన ఆమె ముందు గాభరా పడింది.

"హైద్రాబాదు పోయినాడు".అనింది.

మీ ఆయన వుద్యోగం హైదరాబాదు లోనా? ఎప్పుడు హైదరాబాదులో వుంటాడు వ్యంగ్యంగా అన్నాడు ఎస్. ఐ .రమణి పలక కుండా నిలబడిపోయింది. "వొస్తే త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌కు రమ్మను అని చెప్పి పోలీసులు వెళ్ళిపోయారు. పోతూ పోతూ మా యింట్లోకి, దోమతెరల్లోకి టార్చిలైట్ వేసి వెతుకుతూ పోయారు. ఈ అరుపులకు, సెర్చింగ్‌లకు, చుట్టుపక్కల కుటుంబాలవాళ్ళు అందరూ లేచి

కూర్చున్నారు.

ఆ రోజు నుంచి ఆ కుటుంబానికి, మా కాంపౌండ్‌లోని మిగతా కుటుంబాలతో సంబంధాలు మరింత చెడినాయి. పోలీసులు తన కోసం గాలిస్తున్నారన్న విషయం తెలిసి రెడ్డి కర్నూలు విడిచి పరారు అయినాడు.

భర్త ఎటు పోయినాడో తెలీదు. ఒకవైపు అప్పుల వాళ్ళు, మరోవైపు పోలీసులు. కుటుంబంగడపాలి. యింత టెన్షన్ లో ఆమె ఎలా గడిపిందో నాకు యిప్పటికీ అర్థంకాదు. తన బాధలు, ఆవేదనలు పంచుకోడానికి ఆ యింట్లో యింకో మనిషి కూడాలేడు. అయినా యిటువంటి దౌర్భాగ్యమైన కుటుంబ విషయాలు యితరులతో ఎలా పంచుకుంటుంది ?రమణి వూరికి చెప్పంపితే, రమణి తండ్రి వొచ్చి అప్పులు కొన్ని తీర్చి, యింటి బాడిగ కట్టి, యింటి ఖర్చులకి ఐదువేలు యిచ్చిపోయినాడని తెలిసింది.

ఆ తరువాత మూడునెల్లకు రెడ్డిమళ్ళీ యింటికొచ్చాడు. ఎవరితో కాళ్ళూ,వేళ్ళూ పట్టుకొని పోలీసు కేసు లేకుండా చేసుకున్నాడు. తీసుకున్నడబ్బుకు వడ్డీ లేకుండా అసలుమాత్రం యిచ్చేట్టు పోలీసులు న్యాయం చెప్పారు. వచ్చిన కొద్దిరోజులు మాత్రం చుట్టుపక్కలవాళ్లకు మొహం చాటేస్తూ వచ్చాడు. అందరూ ఆశ్చర్య పోయేట్టు రెడ్డికి యు.డి.సి.గా ప్రమోషన్ వచ్చింది. జిల్లా నాయకుడు 'పెద్దాయన' చలవతో ప్రమోషన్ వచ్చిందని నలుగురూ అనుకున్నారు. ప్రమోషన్ సంగతేమోగానీ, చేతిలో విచ్చలవిడిగా డబ్బు ఆడుతుండడంతో పరిస్థితి మళ్ళీ మొదటి కొచ్చింది. అప్పుడప్పుడూ రమణి పెదవులు చిట్లి పుండ్లు అయ్యేవి. మోహం వాపు వచ్చేది. చేతులకు బెల్లం-సున్నం పట్టీ వేస్తుండేది. అమ్మ ఎప్పుడు అడిగినా బాత్‌రూమ్‌లో జారి పడ్డాననో, తలుపు కొట్టు కుందనో చెప్తుండేది. కానీ చుట్టుపక్కల వాళ్ళందరికీ తెలుసు. రెడ్డి రోజూ తాగి వస్తున్నా డని, రమణిని రోజూ హింసిస్తున్నాడనీ.

రమణి యేంచదువుకుందో తెలుసా ? బి.యస్సీ.. భర్త క్వాలిఫికేషన్ యింటర్... తండ్రి వుద్యోగం చేస్తూ సర్వీసులో వుండగా చనిపోతే రెడ్డికి వుద్యోగం వచ్చింది. వుద్యోగం వుంది కదా అని పిల్లనిచ్చి పెండ్లి చేశారు. తనతో యే విషయంలో కూడా సాటిరాని వొక మృగంతో రమణి జీవితాన్ని యీడుస్తూ వుంది.

ఆ మధ్య రమణి వాళ్ళ నాన్నకు ఆరోగ్యం బాగా లేక ఆస్పత్రిలో చేరాడు. వాళ్ళ అమ్మకూడా వచ్చింది. ఆమెకూడా ఆయనకు తోడుగా ఆస్పత్రిలోనే వుంటున్నది.

ఒకరోజు రాత్రి 10గంటలు అయి వుండొచ్చు. సెంటర్‌నుంచి అప్పుడే యింటికి పోయి భోజనానికి కూర్చున్నా. ముందు హాల్లోంచి రెడ్డి వాళ్లయిల్లు కనిపిస్తూ వుంది. రెడ్డి వచ్చాడు. వెంట ఒక స్నేహితుడు రమణీ ! రమణీ ! మూడు నాలుగు సార్లు పిలిచాడు. జవాబులేదు. "రమూ!రమూ!" తాగివచ్చి నప్పుడు ఈ ముద్దుపిలుపులు మామూలే అయినా జవాబు లేదు "నువ్వు అటువైపు చూడకుండా తిను."అమ్మ నన్ను కసురుకుంది. పదినిముషాలు పిలిచినా లోపల్నుంచి జవాబు లేదు. అటువైపు కిటికీ దగ్గర్నుంచి పిలిచాడు. కిటికీ తలుపులు దబదబా చప్పుడు చూశాడు. రమణి బయటికి రాలేదు. భర్త కోపంగా వున్నట్టు తెలుసుకుందేమో కిటికీ లోంచి ముందు వాకిలి తాళాలు అందించింది. రెడ్డి కోపం గా యిటు వైపు వచ్చి తలుపులు తీశాడు. ఈ లోపు వెంట వచ్చిన వ్యక్తి పాకెట్ తోపాటు జారుకున్నాడు. రెడ్డి లోపలికి వెళ్ళి తలుపులు కిటికీలు అన్నీ బిగించాడు.

మా అంతకు మేము అన్నాలు తిని పడుకున్నాం. రాత్రి రెండు గంటల సమయంలో మంచం దగ్గర ఎవరో కదిలినట్టు అనిపిస్తే అమ్మ భయపడి లేచి కూర్చుంది. యింకేవుంది చూస్తే రమణి, జుట్టు విరబోసు కొని వుంది. అమ్మ నిజంగా భయ పడింది. యేమ్మా! అని రమణిని పలకరించింది. వూ! అని ఎక్కణ్ణుంచే మాట్లాడుతూంది. ముందుకు నడిచి "నీళ్ళకు' 'అని బిందెలు తీసుకుని సందులోకి నడవటం ప్రారంభించింది. హఠాత్తుగా నిద్రలోంచి లేచిన అమ్మకు ఈ పరిస్థితి యేందో అర్థం కాలేదు. పరుగెత్తుకు పోయి చేతిలోబిందె గుంజుకొని రమణిని కాంపౌండులోకి తీసుకొచ్చింది.

"యింకా టైము రెండు గంటలే లోపలికి పోయి పడుకోపో !" అని మెట్లు ఎక్కించి లోపలికి పంపింది.

"మామా ?నాకు చూడమతిస్థిమితం తప్పినట్టుంది ఈ పిల్లకు. పిచ్చి చూపులు చూస్తున్నది." అమ్మతాతతో చెప్పింది. ఈ లోపు రమణి మళ్ళీ బైటికొచ్చింది. కాళ్ళు తట్టుకొని పై మెట్టునుంచి ఒకేసారి మూడు మెట్లు దూకింది. కాళ్ళు స్వాధీనంలో లేనట్టు నడుస్తూ వుంది.

రమణీ పడుకో పోమ్మా !అని అమ్మ మళ్ళీ సముదాయిస్తున్నది.

బాబుకు టిఫిన్ చెయ్యొద్దూ ! అంటూ వరండాలోకి కిరసనాయిలుస్టౌ, అగ్గిపెట్టె తెచ్చు కొని కూర్చుంది.

యింక యింట్లో అందరమూ లేచి కూర్చున్నాం. అమ్మ ఎంత చెప్పినా అక్కడ్నుంచి లేవటం లేదు. "బాబుకు టిఫిన్ చెయ్యాలి కదా " అంటుంది. అక్కణ్ణుంచి లేవదు. కిరస నాయిలు మీద పోసుకొని అంటించు కుంటుందేమోనని మా భయం. అమ్మ అగ్గిపెట్టె గుంజుకుంది. స్టౌ తెచ్చి మా మంచాలకింద పడేసింది. రమణి ని తీసుకు పోయి యింట్లో వదిలి తలుపు వేసివచ్చింది. రాత్రంతా యేంచేసినాడో యేమోరా? పిచ్చిదైంది. వాడు

## హైకూలు

నిదరోతున్న
ఓ మొగ్గ నవ్వితే
అదో దివ్య దర్శనం

★ ★ ★

గాలీ వెలుతురే కాదు
రోడ్డు మీది దృశ్యాలూ
కిటికీ గుండా ఫ్రీగా

★ ★ ★

ఏట్లో చేపలు
'కవి - త'లలో
ఎగురుతుంటాయి

★ ★ ★

– ఐలేని గిరి

మాత్రం యింటి మధ్యలో దున్నపోతు మాదిరి పడి నిద్ర పోతున్నాడు! (అ)నింది అమ్మ కొద్ది సేపు చూశాం. రమణి బైటికి రాలేదు. యింక పడుకొని వుంటుంది. లెమ్మని నిద్రకు వుపక్రమించాం. మగతగా నిద్ర పడుతూ వుంది. యింతలో తాత "ఎవరమ్మా !అంటూ లేచి కూర్చున్నాడు. రమణి ఏదో ట్రాన్స్‌లో వున్నట్టు గొణుగుతూ వుంది. వణుకుతూ వుంది. మామూలుగా తాతకు దూరంగా కూర్చుని గౌరవంగా మాట్లాడే రమణి ఈ రోజు తాత మంచం పైన కూర్చుంగి. తాత చేతిని గట్టిగా పట్టుకుంది. బహుశా తనమనసులో వున్న భయం వల్లకావచ్చు. తాత రక్షణ కల్పిస్తాడన్న నమ్మకం కావచ్చు. అక్కణ్ణుంచి కొంచెంసేపు వరకు లేవలేదు. తాత భయం లేదు లెమ్మని చెప్తూనే వున్నాడు. వున్నట్టుండి కాంపౌండు బైటికి పోయింది. అమ్మ వెంట పోయి మళ్ళీ వెనక్కు ఎలుచుకొచ్చింది. యిప్పుడు వద్దమ్మా! యింత అర్ధరాత్రి ఆడపిల్ల బైటికి పోరాదు. పొద్దున్నే మీ బంధువుల ఇంటికి పోదాం. నేనే వచ్చి నిన్ను వొదిలేసి వొస్తాను. యిప్పుడు పోయి పడుకోపో !" అని తాత ఎంత సర్ది చెప్పినా లోపలికి పోవటం లేదు. మెట్లు దాటుతూనే వణుకుతూ వుంది. చిన్న శబ్దానికి కూడా వులికి పడుతూ వుంది.

"అదిగో అక్కడ ఎవరో వున్నారు "! అని చీకట్లోకి చేయి చూపిస్తూంది. "రేయ్! పోరా "అంటూ రాయి విసురుతుంది. లోపల వున్న దున్నపోతు మాత్రం నిశ్చింతగా నిద్ర పోతున్నాడు. ఆ రాత్రి మా కెవరికీ నిద్రలేదు. ఎపుడెపుడు తుల్లవారుతుందా !అని ఎదురు చూశాం.

నేనైనా మగతగా పడుకున్నానేమో గానీ, అమ్మ, తాత రాత్రంతా కనిపెట్టుకుని కూర్చున్నారు. తెల్లవారుఝామున రమణి వాళ్ల అమ్మ సుభద్రమ్మ వొచ్చింది. ఆమె గుండె జబ్బు మనిషి. అందుకని అమ్మ ఆమెతో ఏమీ చెప్పలేదు.

లోపలికి వెళ్ళినతరువాత పది నిముషాల వరకూ ఆమెకు పరిస్థితి అర్థం కాలేదు. ఆమె బైటికి వచ్చి నీళ్ళు చల్లుతున్న అమ్మ వైపు చూసింది. "రాత్రంతా అదే పరిస్థితే అనింది అమ్మ జవాబుగా."పాపిష్ఠిముండా కొడుకు దాన్ని కాల్చుకు తింటున్నాడు"అని గడప ముందుకూర్చుని యేడుస్తూవుంది సుభద్రమ్మ. యింతలో పాలవాడు వచ్చి పాలకాన్‌ను తలుపుకు ఆనించి పెట్టాడు. తలుపుచప్పుడైందేమో! రమణి పరిగెత్తుకుంటూ వచ్చి తలుపుదగ్గర దబ్బున కూల బడింది. వొళ్ళంతా అదురుతూవుంది. పైట పక్కకు తొలగిన స్పృహకూడా లేదు. అమ్మ వెళ్ళిపైట సర్దింది.

"ఆ యింటి కొచ్చినప్పటినుంచి ఎప్పుడు గూడ రమణిని యిట్లా చూళ్లేదు. పొరపాట్న కూడా పైట పక్కకు తొలగనిచ్చేది కాదు. ఆఖరుకు తాతతో మాట్లాడినా నిండా పైట కప్పుకునేది. అటువంటి మనిషి యే పరిస్థితిలోకి వచ్చింది." అని బాధపడింది అమ్మ.

రమణిదగ్గరకూర్చుని భుజంమీద చెయ్యి వేసింది. ఎందుకునాయనా అట్లా భయపడుతున్నావు. తిక్కదానా! మేమంతా లేమా ?" అని దగ్గరకు తీసుకుని అడిగింది. రమణి అమ్మమీద పడి యేడ్చింది. మాటలు రాలేదు. ఆ సమయంలో వాళ్ళిద్దరూ కేవలం స్త్రీలు మాత్రమే. కులాలు, హోదాలు, కట్టుబాట్లు ఏమీ గుర్తులేవు. ఒకరి హృదయం ఒకరికి అర్థమైన స్త్రీలు మాత్రమే. కొద్ది సేపటికి రమణి ఏడుపు ఆగింది. గొంతు చుట్టూ చేతులు బిగించింది. రాత్రిగొంతు పిసికినట్టు చూపించింది. రాత్రి గలీజు గలీజు తిట్లు - చిన్న పిల్లలు మాట్లాడినట్టు సైగలతో చూపిస్తున్నది. వున్నట్టుండి "అదిగో కోతి ! దాన్ని కొట్టు అంటూ అమ్మ చేయి పట్టుకొని లాగుతూ వుంది.

సుభద్రమ్మ లేచింది. "యింక లాభం లేదమ్మా ! ఎన్ని సార్లని చూస్తాం. యిది నాలుగో సారి. పిల్లప్రాణం మీదకి తీసుకురావటం. నిన్న ఆస్పత్రికి మా చిన్న పిల్లా, దాని మొగుడూ, మా అన్నకొడుకులూ అందరూ మా ఆయన్ను చూడ డానికి వొచ్చినారు. అక్కడ ఈ పిల్లవాళ్లతో నవ్వుతూ మాట్లాడ్తుంటే చూసినాడు అను మానంతో, తలుపు తీయలేదన్న కోపంతో కన్నూ, మిన్నూ గానకుండా కొట్టుంటాడు. డాక్టరుకు చూపించి మావూరుకు తీసుకు పోతాను. యిక్కడుంటే వీడు చంపినా చంపేస్తాడు. అని రమణిని, బాబును తీసుకొని బయలుదేరింది. అమ్మ బైటికి వెళ్లి రిక్షా మాట్లాడుకొని వచ్చింది. రమణి యింకా భయపడుతూనే వుంది. వులికి పడుతూ వుంది. "భయపడొద్దమ్మా ! అమ్మ యిక్కడనే వుంది కదా !" అని అమ్మ అనునయిస్తూ వుంది..

యింకరాను !యింకరాను ! "అని రమణి సైగలతోచూపిస్తూవుంది."అమ్మమ్మా రాత్రి డాడీ అమ్మను కొట్టాడు. అమ్మ కింద పడి పోయినాక తలగోడ కేసి కొట్టాడు. అన్నాడు బాబు. రాత్రి జరిగిన బీభత్సం తరువాత, వాడు కూడా యింట్లోకి పోవడానికి భయపడు తున్నాడు.మామూలుగానే వాడు వాళ్లనాన్నకు దూరదూరంగా వుంటాడు. ఈ సంఘటన వాడి భవిష్యత్తుమీద యే రాక్షసముద్రవేస్తుందో ? రమణి వెళ్ళిపోయింది.......

★ ★ ★

కథ ఆపేశాడు రమేష్. మొహంలో అలసట కనిపిస్తూ వుంది. విసుగ్గా మొహం రుద్దుకొని సిగరెట్టు ముట్టించాడు. సిగరెట్ రాపర్ చేతిలోకి తీసుకొని దానిమీద సున్నాలు గీస్తున్నాడు. ముక్కలు ముక్కలుగా చేస్తున్నాడు. క్రింది పెదవి వణుకుతూ వుంది. ఎమోషన్‌ను ఆపుకోలేకుండా వున్నాడు. భరింపలేని నిశ్శబ్దం. కంట్రోల్ చేసుకోలేకపోతున్నాడు. విసురుగా బైటికి వెళ్ళి రోడ్డు మీద నిలబడ్డాడు. నేను బిల్లు పేచేసి రమేష్ దగ్గరికి వెళ్ళాను. ఈ రెండు రోజులూ తనలోని బాధను చెప్పుకోవడానికి నాకోసం ఎంత పరితపించి వుంటాడో అర్థం చేసుకోగలను. "జీవితంలో మరీయింత సెన్సిటివ్‌గా వుండకూడదు రమేష్. సమాజం బతకనీదు" - అని రమేష్ భుజంపైన చెయ్యివేసి దగ్గరగా తీసుకున్నాను. రమేష్ మాట్లాడలేదు. యింటికి తీసుకుపోవటం మేలు అని అనిపించింది. "యింటికి పోదామా ?" అన్నాను.

"వొద్దు. యింట్లో కూడా యిదే నిశ్శబ్దమే.

యింట్లో అందరం పొద్దున్నుంచి ఎవరి వొంటరి గోళాల్లో వాళ్ళం" ... అని కళ్ళు మూసుకున్నాడు. అటువైపు తిరిగి కళ్ళు తుడుచుకున్నాడు.

## రవీంద్రభారతిలో ఉగాది వేడుకలు

### వేద పండితులు, కవులకు సన్మానం

పంచాంగ శ్రవణం చేసిన సహస్రావధాని మాడుగుల నాగఫణిశర్మను రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పూలదండ, శాలువా, నగదునిచ్చి సత్కరించారు. అనంతరం దేవాదాయశాఖ పక్షాన ప్రముఖ వేదపండితులు గౌరీభట్ల రఘురామశాస్త్రి (మెదక్), హరిలక్ష్మీ నరసింహశర్మ (మహబూబ్‌నగర్); వై.వి.ఎస్. సోమయాజులు, సి.వి.సుబ్రహ్మణ్యం (జ్యోతిషం),జి.వి.సుబ్రహ్మణ్యం (హైదరాబాదు), రేగులగడ్డ షేక్‌హుస్సేన్ - నాదస్వరం (ఖమ్మం); ప్రముఖ కవులు బోయి భీమన్న, గుంటూరు శేషేంద్రశర్మ, నండూరి రామకృష్ణమాచార్యులు, ఉత్పల సత్యనారాయణాచార్య. డా॥ ఎన్.గోపి, జె. బాపురెడ్డి, ప్రొఫెసర్ కొలకులూరి ఇనాక్, నాగభైరవ కోటేశ్వరరావు, ప్రొ॥ బేతవోలు రామబ్రహ్మం, డా॥ కె. సంజీవరావు, డా॥ వాసా ప్రభావతి, విజయ శిఖామణి, శ్రీమతి సిహెచ్. స్వరాజ్యలక్ష్మి, బి. రాములు, డా॥ దేవరాజు మహారాజులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్పీకరు రామకృష్ణుడు, మంత్రి శ్రీమతి ఈవూరి సీతారామ్మలు పూలదండలు, జ్ఞాపికలు, నగదునిచ్చి సత్కరించారు. చివరిగా 'కవి సమ్మేళనం' జరిగింది. ఉగాది వేడుకల్లో పలువురు రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు.

నా చేతిని తీసుకొని కరచాలనం చేస్తూ చేతిని వొత్తాడు. ఈ రాత్రి నాతో పాటు వుంటావా ?'' చిన్నపిల్లాడిలాగా మొహం పెట్టి బంగపోతున్నాడు. ఒకతోడు అవసరం అని నాకూ అనిపించింది. "సరేలే ! అలా తుంగభద్ర వొడ్డుకు పోదాం పద !'' అని వెంట తీసుకు పోయాను. దారిలో మాటల్లేవు. రమేష్ ఈ సంఘటన తరువాత దేని గురించి అంత సంఘర్షణ పడుతున్నాడో నాకు అర్థం కాలేదు. యిసుకలో కూర్చున్నాం. రమేష్ యిసుకలో మళ్ళీ వలయాలు గీస్తున్నాడు. చెరిపేస్తున్నాడు.

"రమణి జీవితం యేమౌతుంది'' మళ్ళీ కదిపాను నేను.

"ఏమౌతుంది. అందర్లాగానే - ఒక హత్యగానో, ఒక ఆత్మ హత్యగానో, ఒక భీభత్స దృశ్యంగానో .. నన్ను వేధిస్తున్న సమస్య. రమణి జీవితం కాదు. ఎందుకంటే ఆమె జీవితం ఎలా వుండాలనేది ఆమే నిర్ణయించుకుంటుంది. కొద్దో గొప్పో ఆమె తల్లిదండ్రులూ నిర్ణయిస్తారు. యిప్పుడు యింటికి వెళ్ళినా రెండు నెలల కంతా ఆమె తిరిగి వస్తుంది. ఉద్రేకం చల్లారి ఆరోగ్యం బాగయినాక మళ్ళీ భర్త దగ్గరకు వచ్చేస్తుంది. వెళ్ళిపోవటం ఆమెకూ కొత్తకాదు. తిరిగి రావటం భర్తకూ కొత్తకాదు. యిది నాలుగో సారి. అంతే - ఆ తల్లిదండ్రులకు యిష్టం లేకపోయినా రమణి వత్తిడి మీదనే మళ్ళీ యిక్కడికి తెచ్చివదిలి, చేసిన అప్పులు తీర్చి వెళుతుంటారు'. అని ఆగిపోయాడు.

"ఈ కుటుంబాలు ఎందుకిట్లా తయారౌతున్నాయి. యింత హింసతో, యింత నిర్బంధంతో, అచ్చం ఒక జైలులాగా వున్న ఈ కుటుంబం యిట్లా కొనసాగాల్సిందేనా ?'' రమేష్‌కు ఉద్రేకంతో మాటలు రావటం లేదు. రమేష్ ఒక మౌలిక మైన ప్రశ్న దగ్గర ఆగాడు. గాలానికి తగులుకున్న చేపలా ఆ ప్రశ్నకు తగులుకొని విలవిల లాడుతున్నాడు. రమేష్ ప్రశ్నలో ఈ కుటుంబం బద్దలైపోతే బాగుండు నన్న కోరిక వుండేది. కానీ నా దగ్గర మాత్రం ఆ ప్రశ్నకు జవాబు వుందా? లేదు !

దూరంగా బ్రిడ్జి మీద లారీల శబ్దం వినిపిస్తూ వుంది. రమేష్ వైపు చూశాను. యిసుకలో పడుకొని నక్షత్రాల్ని చూస్తున్నాడు. డిస్టర్బ్ చేయటం యిష్టం లేకపోయింది. మళ్ళీ నా ఆలోచనల్లోకి నేను అన్నాకెరెనినా నుంచి రమణి జీవితం దాక స్త్రీ పురుష సంబంధాల అన్వేషణ ...

తెగిన లింకు దొరికేటట్టు అనిపిస్తుంది గానీ దొరకదు.

"రమేష్ నువ్వూ సైన్స్ తెలిసిన వాడివే. కాస్త ఆలోచిద్దాం. రెండు పరమాణువుల మధ్య బంధం ఎట్లా ఏర్పడుతుంది. వాటిలో వున్న ఎనర్జీని, Stess నూ తగ్గించుకునే క్రమంలో, ఒక స్థిరత్వం కోసం. ఈ స్థిరత్వం పరమాణువుల మీద ఎంత ఆధారపడి వుంటుందో, చుట్టూ పరిస్థితుల మీద కూడా అంతే ఆధారపడి వుంటుంది. పరిస్థితుల్ని మార్చామనుకో. మారిన పరిస్థితుల్లో అది స్థిరంగా వుండలేదు. విచ్ఛిన్నం కావాల్సిందే. యింత మెకానికల్ కాదు గానీ ది సేమ్ ఈజ్ ది కెమిస్ట్రీ ఆఫ్ ఫామిలీ.'' అని ఆగిపోయాను.

రమేష్ లేచి కూర్చున్నాడు. మొహంలో అనేక అనుమానాలు. నేను చెప్పిన విషయం అర్థం అయ్యీ కాక - త్రిశంకు స్వర్గంలో వున్నట్టు.

"ఈ కుటుంబం ఎప్పుడో పాత సామాజిక వ్యవస్థలో ఏర్పడింది. చుట్టూ పరిస్థితులు మారాయి. వూహించలేనంతగా మారాయి. ఈ వత్తిడికి తట్టుకోలేదు. పాత రూపంలో వున్న యిది విచ్ఛిన్నం కావాల్సిందే''. నా ఆలోచన రమేష్‌కు నమ్మకం కలిగించినట్టే అనిపించింది.

"కానీ ఈ విచ్ఛిన్నం యింత బాధాకరంగా, భీబత్సంగా జరగాల్సిందేనా ?

ఈ హింస అనివార్యమా ?'' రమేష్ ఆత్రంగా ప్రశ్నిస్తున్నాడు. "ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా జరిగిపోతే బాగుండునని నాకూ అనిపిస్తుంది. కానీ అది మన చేతుల్లో లేదు. నాణానికి యింకో వైపు సింహం కూడా వుంది. దాని చేతుల్లో వుంది.''

"కుటుంబమే లేకపోతే మనుగ'' ...

యేం ! లేకపోతే - .... లేకపోవడమంటే ఈ పుచ్చు పట్టిన రూపంలో లేకపోవడం ... యింకొక మానవీయ నిర్మాణాన్ని వెతుక్కోవడం .... రమేష్ మళ్ళీ పడుకున్నాడు. మేము పెరిగిన కుటుంబం, సమాజం యింత వరకూ మమ్మల్ని ఎప్పుడూ దీని గురించి ఆలోచించ నీయలేదు. పెళ్ళి గురించి, కుటుంబం గురించి అసలింత వరకూ మాట్లాడనీయలేదు....

మా జీవితాల్లో ఒక కొత్త వెతుకులాట ప్రారంభమైంది.

★ ★ ★